# మంగళ సూత్రం

★

రచన :
శ్రీ ఎర్రోజు సత్యం.



"ఒరేయ్ రఘు! మనం కష్టపడి పైకి వచ్చినవాళ్ళం. కష్టాలంటే ఏమిటో మనకు బాగా తెలుసు. బ్రతుకలేని బడిపంతులుగా పని చేస్తూ, చాలీ చాలని జీతంతో, ధర్మాత్ముల సహాయంతో, నిన్ను డాక్టర్‌గా చేయగలిగాను. ఈనాడు డాక్టర్‌గా నీవు కష్టంలో ఉన్నవారికి నిస్వార్థంతో సేవ చేస్తు, కీర్తిని పొందాలి కాని డబ్బుకు కక్కుర్తిపడి అన్యాయంగా డబ్బు సంపాదించకు నాయనా" అన్నాడు పరంధామయ్య డబ్బు సంపాదించడమే తన ధ్యేయంగా భావించిన కుమారినితో.

"చాల్లెండి! ఎప్పుడూ గడచిన పాడు రోజుల్ని జ్ఞాపకం చేసుకుంటు కొడుకులో నిరాశను నూరిపోస్తున్నారు. సమయం చిక్కినపుడే రెండు చేతులా ఆర్జించి హాయిగా బ్రతుకాలి గాని అవేం మాటలండి" అంది కాంతమ్మ భర్తతో.

"నాన్నగారూ! మీరు హాయిగా తింటూ హారేరామా హారే కృష్ణా అంటూ కాలం గడపాలి. గాని ఇలాంటి వ్యవహార విషయాలలో ఎందుకు పట్టించుకుంటారు. అసలే మీ ఆరోగ్యం బాగాలేదు" అన్నాడు రఘు తండ్రితో.

"విన్నారా? కొడుకు చెప్పే మాటల్ని జాగ్రత్తగా విని ఏ చీకూ చింతా లేకుండా ఓ పదేళ్ళు బ్రతుకండి. నా మాంగల్యాన్ని కాపాడండి" అంది కాంతమ్మ మంగళ సూత్రాన్ని కళ్ళకద్దుకుంటు.

"నేను చెప్పే మంచిమాటలు మీ చెవికెక్కవు, మీకు కావలసింది డబ్బు. అన్యాయంగా సంపాదించె డబ్బు అనర్థాలకు గురి చేస్తుంది. ఆ పాపం ఊరికే పోదు. ఎవరినో ఒకరిని పొట్టన పెట్టుకుంటుందని మాత్రం మరువకండి" అంటూ లేచిపోయాడు పరంధామయ్య.

పరంధామయ్య వైపు విస్మయంగా చూస్తూ నిల్చుండిపోయారు తల్లీ కొడుకులు.

దవాఖానలో కూర్చున్న రఘు నేడు యాభై రూపాయలైనా సంపాదించలేక పోయానే అనుకొంటూ విచారంలో మునిగిపోయాడు. అప్పుడే ఒక స్త్రీ వ్యాధిగ్రస్తుడైన భర్తను పట్టుకొని హాస్పటల్లోకి వచ్చి "డాక్టర్ గారూ! మీ కాళ్ళు పట్టుకుంటాను. నా భర్తను బ్రతికించండి మేము చాలా పేదవాళ్ళం" అంటూ విలపించింది.

డాక్టర్ రఘు రోగిని స్టెతస్కోప్‌తో పరీక్షించి టెంపరేచర్ ని చూసి మామూలు జ్వరమైనా డబ్బులాగాలన్న దుర్బుద్ధిచే వ్యాధి ముదిరిందని అశ్రద్ధచేస్తే టీ. బి. తో మరణిస్తాడని ఆమెలో భయాన్ని కలిగించాడు. అమాయకురాలైన ఆవిడ "డాక్టర్ గారూ! నా భర్తను బ్రతికించండీ" అంటూ హృదయ విదారకంగా రోదించింది.

"నీ భర్త బ్రతకాలంటె వంద రూపాయలు కావాలి" అన్నాడు రఘు నిర్దయుడై.

"నూరు రూపాయలు నే నెక్కడినుండి తేగలను బాబూ! లేనోళ్ళం మమ్మల్ని కాపాడండి బాబూ" అంటు కాళ్ళు పట్టుకుంది.

"అయితే యాభయి రూపాయలైనా ఇవ్వు వ్యాధి తగ్గిపోతుంది" విసుక్కుంటు అన్నాడు.

"నా దగ్గిర చిల్లిగవ్వ కూడా లేదు డాక్టర్ గారూ! దైవంమీద ప్రమాణం చేసి చెపుతున్నాను నా వద్ద ఈ మంగళసూత్రం తప్ప మరేమి లేదు" అంది కన్నీళ్ళతో.

"అయితే ఆ మంగళసూత్రాన్ని అమ్మి నీ భర్తను బ్రతికించుకో" రఘు కర్కశంగా చెప్పాడు.

"మంగళసూత్రాన్ని నేను ఎక్కడికిపోయి అమ్మగలను బాబూ! మీరే ఉంచుకొని నా

(5)


యెలెన్

ELLEN

ISI

మోటార్లు మరియు పంపులు

ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



Manufacturers of :-

Single Phase Motors, 3 Phase Motors Centrifugal Pumps, Domastic Pumps, Domestic Mono Blocks and Jet Pumps, Jet Mono Blocks.




FOR PARTICULARS

ELLEN INDUSTRIES

Peelamedu, Coimbatore - 641 004.

: బ్రాంచి :

యెలెన్ ఇండస్ట్రీస్

7-8-177, ఘన్‌మండి, సికిందరాబాదు-3 (ఎ.పి.)

భర్తను బ్రతికించకండి” అంటు మంగళ సూత్రాన్ని అందించింది.

రగు ఆశతో మంగళసూత్రాన్ని తీసికొని జేబులో వేసుకున్నాడు. ఎందుకో మంగళ సూత్రాన్ని తీసుకుంటున్నప్పుడు అతని చేతులు వణికాయి. గుండెలో దడ దడ ప్రారంభ మైంది. అయినా అవేమి లెక్క చేయకుండ డాక్టర్ రగు అమాయకురాలి మంగళ సూత్రాన్ని కాజేసి ఏదో ఇంజక్షనిచ్చి కొన్ని మందులతో ఆమెను సాగనంపాడు.

అనుకున్న ప్రకారం ఆనాడు డబ్బు సంపాదించగలిగాననుకుంటు హుషారుగా రగు ఇంటికి బయలు దేరాడు.

తన ఇంటిముందర చాలామంది గుమిగూడి ఉండడం చూచి రగు ఆదుర్దాగా గుంపును చేరుకున్నాడు.

తండ్రి శవాన్ని పట్టుకొని తల్లి హృదయ విదారకంగా రోదిస్తుంది.

“ఏమండీ! అప్పుడే మీకు నూరేళ్ళు నిండాయా? నాకు పసుపుకుంకుమ లేకుండా నే నెలా బ్రతుకగలనండీ? నేనూ చచ్చిపోతా నండీ” అంటూ తలను కొట్టుకుంటుంది.

రగు నిశ్చేష్టుడై నిల్చుండి పోయాడు. ఆడదానికి మంగళసూత్రం ఎంత విలువైనదో తన తల్లి రోదన ద్వారా తెలుసుకున్నాడు.

పాపం! అమాయకురాలైన ఒక స్త్రీ మంగళసూత్రాన్ని కాజేశాడు తను. ఆ పాపమే తన తండ్రిని పొట్టన పెట్టుకున్నదేమో! అని అనుకుంటున్న రగుకి “నేను చెప్పే మంచి మాటలు మీ చెవి కెక్కవు. మీకు కావలసింది డబ్బు. అన్యాయంగా సంపాదించే డబ్బు అనర్థాలకు గురి చేస్తుంది. ఆ పాపం ఊరికే పోదు. ఎవరినో ఒకరిని పొట్టన పెట్టుకుంటుందన్న మాట మాత్రం మరువకండి” అంటు ఒకప్పుడు తండ్రి చెప్పిన మాటలు జ్ఞాపక మొచ్చాయి.

ఇక రగు ఆగలేక పోయాడు. “నాన్నా” అంటూ ఒక్కసారిగా తండ్రి పై బడి బోరున ఏడ్చాడు.

“ధనాశ చేత ఒక అమాయకురాలి మంగళ సూత్రాన్ని నేను కాజేశాను. ఆ పాపానికి ఫలితంగా దేవుడు నీకు మంగళసూత్రం లేకుండా చేశాడమ్మా” అంటూ తల్లి ఒడిలో తల పెట్టుకొని ఏడ్చాడు రగు.

డాక్టర్ రగు మాటలు అక్కడున్న వారెవరికీ అర్థం కాలేదు. కాని కాంతమ్మ మాత్రం అర్థం చేసికో గలిగింది.



మన్నికకు, ఆహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

